# యెషయా 5వ అధ్యాయము

నా ప్రియుని గూర్చి పాడెదము వినుడి. అతని ద్రాక్షతోటనుబట్టి నాకిష్టుడైనవానిగూర్చి పాడెదను వినుడి.
సత్తువ భూమిగల కొండమీద నా ప్రియునికొక ద్రాక్షతోట యుండెను
2 ఆయన దానిని బాగుగా త్రవ్వి రాళ్లను ఏరి అందులో శ్రేష్ఠమైన ద్రాక్షతీగెలను నాటించెను
దాని మధ్యను బురుజు ఒకటి వేయించి ద్రాక్షతొట్టిని తొలిపించెను. ద్రాక్షపండ్లు ఫలింపవలెనని యెదురు
చూచుచుండెను గాని అది కారుద్రాక్షలు కాచెను
3 కావున యెరూషలేము నివాసులరా, యూదావారలారా, నా ద్రాక్షతోట విషయము నాకు న్యాయము
తీర్చవలెనని మిమ్ము వేడుకొనుచున్నాను
4 నేను నా ద్రాక్షతోటకు చేసినదానికంటె మరేమి దానికి చేయగలను? అది ద్రాక్షపండ్లు కాయునని నేను
కనిపెట్టినపుడు. అది కారుద్రాక్షలు కాయుటకు కారణమేమి?
5 ఆలోచించుడి, నేను నా ద్రాక్షతోటకు చేయబోవు కార్యమును మీకు తెలియజెప్పెదను. నేను అది
మేసివేయబడునట్లు దాని కంచెను కొట్టి వేసెదను. అది త్రొక్కబడునట్లు దాని గోడను పడగొట్టి దాని
పాడుచేసెదను
6 అది శుద్ధిచేయబడదు పారతో త్రవ్వబడదు. దానిలో గచ్చపొదలును బలురక్కసి చెట్లును బలిసియుండును.
దానిమీద వర్షింపవలదని మేఘములకు ఆజ్ఞనిచ్చెదను
7 ఇశ్రాయేలు వంశము సైన్యములకధిపతియగు యెహోవా ద్రాక్షతోట యూదా మనుష్యులు ఆయన కిష్టమైన
వనముఆయన న్యాయము కావలెనని చూడగా బలాత్కారము కనబడెను. నీతి కావలెనని చూడగా
రోదనము వినబడెను
8 స్థలము మిగులకుండ మీరు మాత్రమే దేశములో నివసించునట్లు ఇంటికి ఇల్లు కలుపుకొని పొలమునకు
పొలము చేర్చుకొను మీకు శ్రమ
9 నేను చెవులార వినునట్లు సైన్యములకధిపతియగు యెహోవా స్పష్టముగా ఈ మాట నాతో సెలవిచ్చెను
–నిజముగా గొప్పవియు దివ్యమైనవియునైన యిండ్లు అనేకములు నివాసులులేక పాడైపోవును.
10 పది ఎకరముల ద్రాక్షతోట ఒక కుంచెడు రసమిచ్చును
తూమెడు గింజలపంట ఒక పడియగును
11 మద్యము త్రాగుదమని వేకువనే లేచి ద్రాక్షారసము తమకు మంట పుట్టించువరకు చాలా రాత్రివరకు
పానము చేయువారికి శ్రమ
12 వారు సితారా స్వరమండల తంబుర సన్నాయిలను వాయించుచు ద్రాక్షారసము త్రాగుచు విందు
చేయుదురుగాని యెహోవా పని యోచింపరు. ఆయన హస్తకృత్యములను లక్ష్యపెట్టరు
13 కావున నా ప్రజలు జ్ఞానము లేకయే చెరపట్టబడి పోవుచున్నారు. వారిలో ఘనులైనవారు నిరాహారులుగా
నున్నారు. సామాన్యులు దప్పిచేత జ్వరపీడితులగుదురు

14 అందుచేత పాతాళము గొప్ప ఆశపెట్టుకొని అపరిమితముగా తన నోరు తెరచుచున్నది. వారిలో
ఘనులును సామాన్యులును. ఘోషచేయువారును హర్షించువారును పడిపోవుదురు
15 అల్పులు అణగద్రొక్కబడుదురు. ఘనులు తగ్గింపబడుదురు గర్విష్ఠులు చూపు తగ్గును
16 సైన్యములకధిపతియగు యెహోవాయే తీర్పు తీర్చి మహిమపరచబడును. పరిశుద్ధుడైన దేవుడు నీతినిబట్టి
తన్ను పరిశుద్ధపరచు కొనును
17 అది మేతబీడుగా నుండును గొఱ్ఱెపిల్లలు అచ్చట మేయును. గర్వించినవారి బీడు భూమిని విదేశీయులైన
కాపరులు అనుభవింతురు.
18 భక్తిహీనతయను త్రాళ్లతో దోషమును లాగుకొనువారికి శ్రమ. బండిమోకులచేత పాపమును
లాగుకొనువారికి శ్రమ వారు ఇట్లనుకొనుచున్నారు
19 –ఆయనను త్వరపడనిమ్ము. మేము ఆయన కార్యమును చూచునట్లు ఆయనను
దానిని వెంటనే చేయనిమ్ము. ఇశ్రాయేలుయొక్క పరిశుద్ధదేవుని ఆలోచన మాకు తెలియబడనట్లు
అది మా యెదుట కనబడనిమ్ము
20 కీడు మేలనియు మేలు కీడనియు చెప్పుకొని, చీకటి వెలుగనియు వెలుగు చీకటనియు ఎంచుకొనువారికి
శ్రమ. చేదుతీపి అనియు తీపి చేదనియు ఎంచుకొనువారికి శ్రమ
21 తమ దృష్టికి తాము జ్ఞానులనియు, తమ యెన్నికలో తాము బుద్ధిమంతులనియు తలంచుకొనువారికి శ్రమ
22 ద్రాక్షారసము త్రాగుటలో ప్రఖ్యాతినొందినవారికిని, మద్యము కలుపుటలో తెగువగలవారికిని శ్రమ
23 వారు లంచము పుచ్చుకొని దుష్టుడు నీతిమంతుడని తీర్పు తీర్చుదురు, నీతిమంతుల నీతిని దుర్నీతిగా
కనబడచేయుదురు
24 సైన్యములకధిపతియగు యెహోవా యొక్క ధర్మశాస్త్రమును నిర్లక్ష్యపెట్టుదురు. ఇశ్రాయేలు యొక్క
పరిశుద్ధదేవుని వాక్కును తృణీకరించుదురు. కాబట్టి అగ్నిజ్వాల కొయ్యకాలును కాల్చివేయునట్లు
ఎండిన గడ్డిమంటలో భస్మమగునట్లు వారి వేరు కుళ్లిపోవును. వారి పువ్వు ధూళివలె పైకి ఎగిరిపోవును
25 దానినిబట్టి యెహోవా కోపము ఆయన ప్రజలమీద మండుచున్నది. ఆయన వారిమీదికి తన బాహువు
చాచి వారిని కొట్టగా పర్వతములు వణకుచున్నవి. వీధుల మధ్యను వారి కళేబరములు పెంటవలె
పడియున్నవి. ఇంతగా జరిగినను ఆయన కోపము చల్లారలేదు. ఆయన బాహువు ఇంకను
చాపబడియున్నది.
26 ఆయన దూరముగానన్న జనములను పిలుచుటకు ధ్వజము నెత్తును. భూమ్యంతమునుండి వారిని
రప్పించుటకు ఈలగొట్టును. అదిగో వారు త్వరపడి వేగముగా వచ్చుచున్నారు
27 వారిలో అలసినవాడైనను తొట్రిల్లువాడైనను లేడు. వారిలో ఎవడును నిద్రపోడు కునుకడు
వారి నడికట్టు విడిపోదు వారి పాదరక్షలవారు తెగిపోదు
28 వారి బాణములు వాడిగలవి. వారి విండ్లన్నియు ఎక్కు పెట్టబడియున్నవి. వారి గుఱ్ఱముల డెక్కలు
చెకుముకి రాళ్లతో సమానములు. వారి రథచక్రములు సుడిగాలి తిరిగినట్టు తిరుగును

29 ఆడుసింహము గర్జించినట్లు వారు గర్జించుదురు. కొ౦దమసింహము గర్జించినట్లు గర్జనచేయుచు
వేటను పట్టుకొని అడ్డమేమియు లేకుండ దానిని ఎత్తుకొని పోవుదురు. విడిపింపగలవాడెవడును ఉండడు
30 వారు ఆ దినమున సముద్రఘోషవలె జనముమీద గర్జన చేయుదురు. ఒకడు భూమివైపు చూడగా
అంధకారమును బాధయు కనబడును. అంతట దేశముమీది వెలుగు మేఘములచేత చీకటియగును.

# Isaiah 5

1 Now will I sing to my wellbeloved a song of my beloved touching his vineyard. My wellbeloved hath a vineyard in a very fruitful hill:

2 And he fenced it, and gathered out the stones thereof, and planted it with the choicest vine, and built a tower in the midst of it, and also made a winepress therein: and he looked that it should bring forth grapes, and it brought forth wild grapes.

3 And now, O inhabitants of Jerusalem, and men of Judah, judge, I pray you, betwixt me and my vineyard.

4 What could have been done more to my vineyard, that I have not done in it? wherefore, when I looked that it should bring forth grapes, brought it forth wild grapes?

5 And now go to; I will tell you what I will do to my vineyard: I will take away the hedge thereof, and it shall be eaten up; and break down the wall thereof, and it shall be trodden down:

6 And I will lay it waste: it shall not be pruned, nor digged; but there shall come up briers and thorns: I will also command the clouds that they rain no rain upon it.

7 For the vineyard of the LORD of hosts is the house of Israel, and the men of Judah his pleasant plant: and he looked for judgment, but behold oppression; for righteousness, but behold a cry.

8 Woe unto them that join house to house, that lay field to field, till there be no place, that they may be placed alone in the midst of the earth!

9 In mine ears said the LORD of hosts, Of a truth many houses shall be desolate, even great and fair, without inhabitant.

10 Yea, ten acres of vineyard shall yield one bath, and the seed of an homer shall yield an ephah.

11 Woe unto them that rise up early in the morning, that they may follow strong drink; that continue until night, till wine inflame them!

12 And the harp, and the viol, the tabret, and pipe, and wine, are in their feasts: but they regard not the work of the LORD, neither consider the operation of his hands.

13 Therefore my people are gone into captivity, because they have no knowledge: and their honourable men are famished, and their multitude dried up with thirst.

[14]Therefore hell hath enlarged herself, and opened her mouth without measure: and their glory, and their multitude, and their pomp, and he that rejoiceth, shall descend into it.

[15]And the mean man shall be brought down, and the mighty man shall be humbled, and the eyes of the lofty shall be humbled:

[16]But the LORD of hosts shall be exalted in judgment, and God that is holy shall be sanctified in righteousness.

[17]Then shall the lambs feed after their manner, and the waste places of the fat ones shall strangers eat.

[18]Woe unto them that draw iniquity with cords of vanity, and sin as it were with a cart rope:

[19]That say, Let him make speed, and hasten his work, that we may see it: and let the counsel of the Holy One of Israel draw nigh and come, that we may know it!

[20]Woe unto them that call evil good, and good evil; that put darkness for light, and light for darkness; that put bitter for sweet, and sweet for bitter!

[21]Woe unto them that are wise in their own eyes, and prudent in their own sight!

[22]Woe unto them that are mighty to drink wine, and men of strength to mingle strong drink:

[23]Which justify the wicked for reward, and take away the righteousness of the righteous from him!

[24]Therefore as the fire devoureth the stubble, and the flame consumeth the chaff, so their root shall be as rottenness, and their blossom shall go up as dust: because they have cast away the law of the LORD of hosts, and despised the word of the Holy One of Israel.

[25]Therefore is the anger of the LORD kindled against his people, and he hath stretched forth his hand against them, and hath smitten them: and the hills did tremble, and their carcases were torn in the midst of the streets. For all this his anger is not turned away, but his hand is stretched out still.

[26]And he will lift up an ensign to the nations from far, and will hiss unto them from the end of the earth: and, behold, they shall come with speed swiftly:

[27]None shall be weary nor stumble among them; none shall slumber nor sleep; neither shall the girdle of their loins be loosed, nor the latchet of their shoes be broken:

[28]Whose arrows are sharp, and all their bows bent, their horses' hoofs shall be counted like flint, and their wheels like a whirlwind:

[29]Their roaring shall be like a lion, they shall roar like young lions: yea, they shall roar, and lay hold of the prey, and shall carry it away safe, and none shall deliver it.

[30]And in that day they shall roar against them like the roaring of the sea: and if one look unto the land, behold darkness and sorrow, and the light is darkened in the heavens thereof.